**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 9 ఆగస్టు, 2020.

**విజయవాడ అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలి**
**బాధ్యులను శిక్షించాలి**

విజయవాడలో కోవిడ్ ఆసుపత్రిగా మార్చిన ప్రయివేటు హోటల్‌లో అగ్ని ప్రమాదంలో 11 మంది మృతి చెందడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. మృతులకు సంతాపం, సానుభూతి తెలుపుతున్నది. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నది. బాధితులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలి. ఆసుపత్రుల్లో వున్నవారికి మెరుగైన వైద్యం అందించాలి.

**ప్రయివేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలి**

కార్పొరేట్ ఆసుపత్రుల భద్రతను, ఫీజుల వసూళ్ళను ప్రభుత్వం నియంత్రించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కరోనా తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గత్యంతరం లేక రోగులు ప్రయివేటు ఆసుపత్రులు ఆశ్రయిస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకొని కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని హోటళ్ళను కోవిడ్ ఆసుపత్రులుగా మార్చారు. భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కానీ ప్రజలకు వైద్యం అందడంలేదు.

కార్పొరేటు, ప్రయివేటు ఆసుపత్రులలో ఫీజుల వసూళ్ళకు సంబంధించి నియమ నిబంధనలు విధిస్తూ జులై 8 న జివో నెం. 77, జులై 20న జివో నెం. 78 విడుదల చేసింది. అయినా వీటి అమలు నామమాత్రంగా ఉంది. వీటి అమలుకు సంబంధించి ప్రభుత్వ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతున్నది. అందువలన ప్రభుత్వం వైద్య సేవలను విస్తరింపజేయాలి. ప్రయివేటు వైద్య శాలల్లో నియమ నిబంధలను అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం వైద్య సౌకర్యాలు పెంచాలి. అదనపు ఆసుపత్రులు, క్వారంటైన్ సెంటర్లు తగినన్ని ఏర్పాటు చేయాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం కరోనా వైద్యానికి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి